



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 23 ఫిబ్రవరి 2026 - పేజీలు 9


# తపాలాశాఖ సేవలను మరువలేం



- గ్రామీణ డాక్ సేవక్‌కు 150 సంవత్సరాల చరిత్ర: ముఖ్యమంత్రి చంద్రబాబు
- గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మర్చిపోలేం: జ్యోతిరాదిత్య సింధియా
- తపాలాశాఖకు ఎయిరిండియా పరిస్థితి రాకూడదు: పెమ్మసాని



### టెక్నాలజీని ప్రమోట్ చేస్తా..

గాజువాకలో ఒక ప్రాంతానికి సింధియా పేరు ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆనాడు వేసిన పునాది వల్లే హైదరాబాద్ గొప్ప నగరంగా మారిందని ఉద్ఘాటించారు. తానెప్పుడూ టెక్నాలజీని ప్రమోట్ చేస్తానని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయ రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చేందుకు ఎంతో కృషి చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: వికసిత్ భారత్ సాధనలో గ్రామీణ డాక్ సేవక్లు ముందుండాలని, గ్రామీణ డాక్ సేవక్‌కు 150 సంవత్సరాల చరిత్ర ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ఎంత వచ్చినా.. ఏఐ వినియోగం పెరిగినా.. గ్రామీణ డాక్ సేవల ప్రయోజనాలు అత్యంత కీలకమని తెలిపారు. ఒకప్పుడు తపాలాశాఖ ద్వారానే ఆర్థిక లావాదేవీలు, దరఖాస్తులు తదితర కార్యకలాపాలు జరిగేవని పేర్కొన్నారు.

మిగతా 03

# పరిశుభ్రతే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయం



**నూతన డంపింగ్ యార్డు, నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన డంపింగ్ యార్డ్ (చెత్త శుద్ధి కేంద్రం) ను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నూతన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య

3లో



పొన్నూరు, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి అంబటి. రాంబాబు ను పొన్నూరు నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు అంబటి. వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి పరామర్శించారు.

# మానసిక ఉల్లాసంతో మంచి ఆరోగ్యం

## మంత్రి నాదెండ్ల

**పురపాలక సంఘాల్లో పునఃప్రారంభమైన హ్యాపీ సండే**



**తెనాలి, మేజర్ న్యూస్:** ప్రజల్లో ఆరోగ్యం పెంపొందించే విధంగా హ్యాపీ సండే కార్యక్రమాన్ని పునః ప్రారంభించినట్లు రాష్ట్ర మంత్రి పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ పాలనలో నిర్వహించిన కార్యక్రమాన్ని పురపాలక సంఘాల్లో తిరిగి పునఃరుద్ధరించారు. ఆదివారం స్థానిక

03 పేజీ

# నేడు కలెక్టరేట్‌లో పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్), రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ లను ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు

మిగతా 3లో

# పేదల భూములు కాజేసేందుకు రెవెన్యూ అధికారుల కుట్ర

**-సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ**




**పెదకాకాని మేజర్ న్యూస్ :** పేదల భూములను కాజేసేందుకు కుట్ర చేస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి పేదల నివాసాలు ఉండే భూములను పెద్దలకు ధార ధాత్తం చేసేందుకు రెవిన్యూ అధికారులు కుట్ర చేస్తున్నారని అటువంటి వారిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ ఆరోపించారు. పెదకాకాని సర్వే నెంబర్ 905 1ఎ1,1ఎ2 లో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నారు అన్నారు. 2007 సంవత్సరం అంటే సుమారు 20 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. కొంత భాగం ఇప్పటికే ఇళ్ల పట్టాలు తయారు చేసినట్లు అధికారులు ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ప్రస్తుతం కొందరు రెవెన్యూ అధికారులు ఆ భూమిని వేరొకరికి కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారు. ముఖ్యంగా పెదకాకాని వీఆర్వో షేక్ షర్మిల సుల్తానా ఆ భూమిని వేరొకరికి అప్పగించేందుకు పేదల నివాసాలు ఉంటున్న కాలనీలో హద్దులను ఆ భూమిని కాజేసేవారికి చూపించడం విశేషం. దీనిపై వీఆర్వో ను ప్రశ్నించగా తాసిల్దార్ ఆదేశాల మేరకే ఆ భూమి హద్దులు వజ్జా వెంకటేశ్వరావు కుమార్తెకు చూయించడం జరిగిందని సమాధానం చెప్పడం జరిగింది. ఉన్నతాధికారులు స్థానిక రెవెన్యూ అధికారుల తీరుపై విచారణ జరిపించి వారిపై చర్యలు తీసుకోవాలని మండల సిపిఎం పార్టీ కాలనీవాసులు కోరుతున్నారు. పేదల నివాసాలపై కన్నేసిన పెద్దలకు భూమిని అప్పగించేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతుందని ఈ వ్యవహారంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు సమాచారం ఉందని దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులందరిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బేతపూడి బాబురావు బి సాంబయ్య కే రాఘవయ్య షేక్ రహీమ్ మునిష మరింబి సిహెచ్ గౌరీ ఉప్పలదిన్నె భవాని షేక్ హసీనా పి నాగమణి కే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లలెరుగని ఆత్మీయత జక్కా సొంతం

**పొన్నూరు, మేజర్ న్యూస్ :** కుల, మత, పర బేధాలు లేని ఆత్మీయత జక్కా శ్రీనివాస్ సొంతం అని వారి అభిమానులు పేర్కొన్నారు. ఈరోజు దివంగత కాంగ్రెస్ నాయకులు కసుకర్రు మాజీ సర్పంచ్ జక్కా శ్రీనివాస్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారి ఆత్మీయులు పాల్గొని జక్కా శ్రీనివాస్ సేవలను కొనియాడారు. రాజకీయాలు, క్రీడలు మరియు సామజిక సేవలలో శ్రీనివాస్ ఈ ప్రాంతంలో తనదైన ముద్రను వేసుకున్నారని గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా యువతను వివిధరంగాల్లో ప్రోత్సహించి వారు ఉన్నత శిఖరాలకు చేరేలా కృషిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల శివయ్య, ఆకుల వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, షేక్ కరీముల్లా, ఏమినేని బ్రహ్మం, చక్కా శ్రీను, అజమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌పై దాడికి సిపిఎం ఖండన

**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం పై బిజెపి కార్యకర్తలు దాడి చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ తీవ్రంగా ఖండించారు. బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుటకు వచ్చి ఆందోళన చేపట్టడం, కార్యాలయంపై కోడిగుడ్లు, రాళ్ళతో దాడి చేయడం హేయమైన చర్య. రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో కూడా బీజేపీ కాంగ్రెస్ ఆఫీసులపై దాడులు చేసింది. పార్టీలు ప్రజా సంఘాలు ప్రజా సమస్యలపై నిరసనలు వ్యక్తం చేయడం సహజం ఇందుకు భిన్నంగా ఒక పార్టీ ఆఫీసు పై మరో పార్టీ వారు దాడి చేయడం లేదా నిరసనలు పేరుతో ఆందోళనలకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అనుమతించకూడని చర్య. గుంటూరులో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ పై దాడికి అవకాశం ఉందని ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చినా దాన్ని నివారించేందుకు పోలీసులు తగు చర్యలు తీసుకోలేదు. దాడి జరుగున్నప్పుడు కూడా పోలీసులు ప్రత్యక్షంగా ఉండి కూడా ప్రేక్షకపాత్ర పోషించారు. రాష్ట్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న పార్టీయే ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడటం, దాడి అనంతరం కూడా దాడికి పాల్పడిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తున్నదనే అభిప్రాయం కలిగేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. ఇలాంటి అప్రజాస్వామిక దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ఆఫీసు పై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని సిపిఎం కోరుతున్నది.

# ధ్యాన బుద్ధుడిని సందర్శించిన ఒడిశా యువత






**అమరావతి మేజర్ న్యూస్:** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం నందు భారత ప్రభుత్వము,కేంద్ర యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ,మై భారత్ కేంద్ర, గుంటూరు ఆధ్వర్యంలో శనివారం నుంచి 5 రోజుల నుండి జరుగుచున్న అంతరాష్ట్రీయ యువ మార్పిడి సమ్మేళన కార్యక్రమంలో భాగముగా హాజరైన ఒడిశాలోని 5 జిల్లాలైన సంబల్పూర్, బార్గర్గ్, కలహంది, బోలాన్గిర్,బాలాసోర్ జిల్లాల నుంచి 37 మంది యువతి యువకులు ఆదివారం అమరావతిలో ధ్యాన బుద్ధుడిని, అమరలింగేశ్వర స్వామి ఆలయం,అమరావతి మ్యూజియం,ఉండవల్లి గుహలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మై భారత్ కేంద్ర జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ అంతర్రాష్ట్ర యువతమధ్య జాతీయ ఐక్యత సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నదని అలాగే చారిత్రక, పర్యాటక పరంగా చరిత్ర గాంచిన అమరావతిని సందర్శించేందుకు ఒడిశా యువతకు కలిగింది అని అన్నారు. ఈసందర్శనకు సహకారం అందించిన టూరిజం డిపార్ట్మెంట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జన చైతన్య సమితి ఎన్ జి ఓ కార్యాలయం ను ఒడిశా యువత సందర్శించి ఎన్ జి ఓ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోలాటం మాస్టర్ తుళ్ళూరి సాంబశివరావు నేతృత్వంలో పొందుగల మురళి కృష్ణ కోలాట బృందం కోలాటం ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో జనచైతన్య సమితి వ్యవస్థాపకులు దాసరి విజయ్ బన్నీ బాబు, కోఆర్డినేటర్ వేలితోటి అనిల్ కుమార్, కెనరా బ్యాంక్ ఆఫీసర్ బెజవాడ జయరావు, మై భారత్ అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ వడ్డాది పృథ్వీ, పేస్ సొసైటీ సెక్రటరీ పారుపల్లి రమేష్, షేక్ సుభానీ, లియకత్ అలీ పాల్గొన్నారు.




## ప్రభుత్వ చీఫ్ విప్ కలెక్టర్ కృత్తిక శుక్ల మార్గదర్శకంలో ఆనంద ఆదివారం కార్యక్రమం

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో వెల్లటూరు రోడ్డులోని శర్మ స్కూల్‌లో ఆనంద ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ప్రతినెల రెండవ, నాలుగో శనివారాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమం నిర్వహణకు స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మార్గదర్శకత్వం అందించారు. పట్టణ జీవనశైలిలో మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపరచడం, సామాజిక అనుబంధం పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.


# మ్యాట్రిమోనీ పరిచయంతో భారీ మోసం



**తెనాలి, మేజర్ న్యూస్ :** వివాహం చేసుకుంటానని నమ్మించి మహిళ నుండి నగదును తీసుకుని వివాహం చేసుకోకుండా బెదిరించిన వ్యక్తిని తెనాలి త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు సీఐ సాంబశివరావు వెల్లడించారు. కొల్లిపర మండలం కొత్తూరులంక గ్రామానికి చెందిన అరవపల్లి వంశీ తెనాలికి చెందిన 34 ఏళ్ల మహిళకు మ్యాట్రిమోనీ ద్వారా పరిచయం ఏర్పడింది. తనకు విడాకులు అయ్యాయని వివాహం చేసుకోవాలన్న ఉద్దేశం ఉందని మహిళకు దగ్గరయ్యారు. మహిళ పనిచేస్తున్న కార్యాలయానికి, ఇంటికి పలు మార్లు వెళ్లి పెళ్లి ప్రస్తావనపై మాట్లాడారు. కొద్దికాలానికి టిప్పర్ కొనుగోలు చేస్తున్నానని డబ్బులు అవసరం అని మహిళ వద్ద నుండి రూ. 12.20 లక్షలు తీసుకున్నాడు. మరికొంత డబ్బులు కావాలని మహిళను అడిగాడు. ఇందుకు ఆమె నిరాకరించడంతో దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించి పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని ఎక్కువ చేస్తే చంపుతానని బెదిరించాడు. మహిళ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. బాధితురాలు ఆన్లైన్ ద్వారా డబ్బు పంపినట్లు పోలీసులు గుర్తించారు. మ్యాట్రిమోనీ పరిచయాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ సాంబశివరావు తెలిపారు.

# తపాలాశాఖ సేవలను మరువలేం





మొదటి పేజీ తరువాయి

ఆదివారం సత్యసాయి ఆధ్యాత్మిక సిటీలో 'గ్రామీణ డాక్ సేవక్' సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఏ పనికావాలన్నా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామన్నారు. పార్శిల్ పంపిణీలో గ్రామీణ డాక్ సేవక్ లను వినియోగించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో పోస్టల్ సదస్సు జరిగింది.

## మాధవరావు సింధియాతో ప్రత్యేక అనుబంధం..

ఉత్తమ గ్రామీణ డాక్ సేవక్‌లకు అతిథులు అవార్డుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. తమ చిన్నప్పుడు అన్నింటికీ పోస్ట్‌మ్యాన్‌పైనే ఆధారపడే వాళ్లమని చెప్పుకొచ్చారు. తాము చదువుకునేటప్పుడు తపాలాశాఖ అందించిన సేవలు మరిచిపోలేమని అన్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్‌పేయి హయాంలో గ్వాలియర్ రాజమాతతో కలిసి పనిచేశామని ప్రస్తావించారు. మాధవరావు సింధియాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు.

## గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మర్చిపోలేం: జ్యోతిరాదిత్య సింధియా

తపాలా వ్యవస్థపై గ్రామ ప్రజలకు ఇంకా విశ్వాసం ఉందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. గ్రామీణ డాక్ సేవక్ల సేవలు మరిచిపోలేమన్నారు. "గ్రామ పెద్ద. డాక్ సేవకన్ను గ్రామీణులు ఎప్పటికీ మరిచిపోలేరు. వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరా. గ్రామీణ డాక్ సేవక్‌ల పిల్లలకు కేంద్రీయ విద్యాలయాల్లో సీట్లు వచ్చేలా చూశా. తపాలాశాఖలో పార్సిల్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలి. పార్సిల్, మెయిల్ నెట్వర్క్లో వేగం పెరగాలి. గ్రామీణ డాక్ సేవక్లకు ఈ-స్కూటర్లు ఇచ్చేలా చూస్తాం" అని జ్యోతిరాదిత్య సింధియా అన్నారు.

## తపాలాశాఖకు ఎయిరిండియా పరిస్థితి రాకూడదు: పెమ్మసాని

పోస్టల్ శాఖలో ఏపీని అగ్రస్థానంలో నిలిపినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తపాలా వ్యవస్థ మూలాలు మన మట్టిలోనే ఉన్నాయన్నారు. బ్రిటిషర్లు రాకముందే మనకు వివిధ రూపాల్లో తపాలా వ్యవస్థ ఉందని చెప్పారు. " ఆధునిక సాంకేతికత ద్వారా తపాలా సేవలు తగ్గిపోయాయి. దేశంలో తపాలాశాఖకు రూ.35వేల కోట్లు ఖర్చు అవుతోంది. కానీ, ఏటా రూ. 13వేల కోట్లే ఆదాయం ఉంది. రైల్వే తర్వాత ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థ తపాలా శాఖ. తపాలాశాఖకు ఎయిరిండియా పరిస్థితి రాకూడదు. లోటును లాభంగా మార్చాలి. ఆదాయం ఎలా పెంచాలో ఆలోచించాలి. పోస్టల్ శాఖ పనితీరు మారాలి. కాలానుగుణంగా పని చేయాలి" అని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

# మానసిక ఉల్లాసంతో మంచి ఆరోగ్యం

## మంత్రి నాదెండ్ల

మొదటి పేజీ తరువాయి

చినరావూరు పార్క్ వద్ద ఏర్పాటుచేసిన హ్యాపీ సండే కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను, క్రీడలను వీక్షించారు. గ్రామీణ వాతావరణంలో గతంలో నాటికలు, నృత్య కళలు యువతకు ప్రేరణగా నిలిచేవన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయన్నారు. తెనాలి వైభవానికి ఏ మాత్రం తీసిపోకుండా రానున్న రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలను ప్రోత్సహించేవిధంగా హ్యాపీ సండే కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. ప్రతినెలా రెండు, నాలుగు ఆదివారాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగ, జ్ఞానం, నడక, సైక్లింగ్, ఆటలు, కథలు, చిత్రలేఖనం, స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం, సంగీతం, సాహిత్యం, జానపద, నృత్య, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సండే హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్

మొదటి పేజీ తరువాయి

జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. రెవిన్యూ క్లినిక్ లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గుంటూరు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారులు గ్రామ స్థాయి రికార్డులతో హాజరు అవుతారని తెలిపారు. మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటి కప్పుడే పరిష్కారం చేయలేని సమస్యలను వారం రోజుల్లో పరిష్కారం చేయుటకు అవసరమైన కార్యాచ రణ ప్రణాళికను డివిజనల్, మండల రెవిన్యూ అధికారు లు సమర్పిస్తామని వివరించారు. రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు.

### మీకోసం వెబ్ సైట్ లో ఆర్జీలు సమర్పించవచ్చు..

ప్రజలు తమ సమస్యలను మీకోసం వెబ్ సైట్ లోను అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు.

# పరిశుభ్రతే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

లోపం లేకుండా చూసేందుకు ఈ డంపింగ్ యార్డులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, గర్భిణీలు మరియు బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వం విద్య మరియు వైద్య రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగానే ఈ నూతన భవనాలను నిర్మించడం జరిగిందని, వీటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సిడిపిఓ కాంత కుమారి మాట్లాడుతూ కేంద్రానికి వచ్చే చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సీఎంకు ఎమ్మెల్యే నసీర్ ఘన స్వాగతం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారులోని శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీలో గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కమ్యూనికేషన్స్ కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య సింధియాకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ భారతదేశంలో డాక్ సేవలు అత్యంత విలువైనవని చెప్పారు. ప్రతి గ్రామాన్ని అనుసంధానిస్తూ ప్రజల వద్దకు పోస్టల్ సేవలను తీసుకెళుతున్న జీడిఎస్ లకు ధన్యవాదాలు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పోస్టల్ శాఖలో టెక్నాలజీని తీసుకొచ్చిందని అన్నారు. దీని ద్వారా ప్రతి వ్యక్తికీ పోస్టల్ తో అనుసంధానం కలిగి ఉంటుందని పేర్కొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు కేంద్రం ఉచితంగా రూ.11,000.. దరఖాస్తు చేసుకోండిలా!

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల కోసం రకరకాల పథకాలను అమలు చేస్తోంది. అలాగే గర్భిణీ స్త్రీల కోసం కూడా ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రభుత్వం సమాజంలోని ప్రతి వర్గానికి వివిధ మార్గాల్లో ఆర్థిక సహాయం అందిస్తుంది. కానీ చాలా మందికి వారు పొందే ప్రయోజనాల గురించి తెలియదు. కేంద్ర ప్రభుత్వం ఊహించిన పథకాలలో కొన్ని మాత్రమే ప్రజలకు చేరాయి. ప్రజల్లో అంతగా ప్రాచుర్యం లేని పథకాల్లో ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (ౡవీవీప్) ఒకటి. దేశంలోని గర్భిణీ స్త్రీల సంక్షేమాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం ప్రారంభించిన పథకం ఇది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ఆహారం, ఇతర సౌకర్యాలను నిర్ధారించడానికి ప్రభుత్వం కొంత మొత్తాన్ని బదిలీ చేస్తుంది.మొదటి కాన్పుకు ప్రభుత్వం రూ.5,000 అందిస్తుంది. ఇందులో రూ.1,000 గర్భధారణ సమయంలో రిజిస్ట్రేషన్ తర్వాత గర్భిణీ స్త్రీ ఖాతాలో జమ అవుతుంది. ఆరవ నెల తర్వాత రూ.2,000, బిడ్డ పుట్టిన తర్వాత మొదటి టీకా పూర్తయిన తర్వాత రూ.2,000 చెల్లిస్తారు. రెండవ డెలివరీకి మీకు రూ. 6,000 అందుతుంది. బిడ్డ జన్మించిన తర్వాత, అన్ని పరీక్షలు, ఇతర విధానాలు పూర్తయిన తర్వాత ఈ మొత్తం మీ ఖాతాలో జమ అవుతుంది.

### ఎలా దరఖాస్తు చేయాలి?

ౡవీవీప్ పథకానికి అంగన్‌వాడీల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మీరు ఫారమ్‌ను పూరించి మీ ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా, గర్భధారణ పరీక్ష నివేదికతో పాటు సమర్పించవచ్చు. అంగన్‌వాడీలతో పాటు మీరు ౡవీవీప్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వెబ్‌సైట్‌కి వెళ్లి 'న్యూ రిజిస్ట్రేషన్ / అప్లై ఆన్‌లైన్' లింక్‌పై క్లిక్ చేయండి. మీరు అవసరమైన సమాచారాన్ని అందించడం ద్వారా దరఖాస్తును పూరించి సమర్పించవచ్చు. కానీ దీనికి అంగన్‌వాడీ లేదా ౡఎజ నుండి నిర్ధారణ అవసరం.

# బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం



- బోడే రామచంద్ర యాదవ్

- బీసీవై పార్టీ ఆధ్వర్యంలో బీసీ సింహ గర్జన



**పెదకాకాని మేజర్ న్యూస్:** బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగుతుందని బిసివై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు ఆదివారం గుంటూరు విజయవాడ మార్గమధ్యలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న పూలే అంబేద్కర్ ప్రాంగణంలో బీసీ సింహ గర్జన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బిసివై పార్టీ ప్రధాన ఉద్దేశం అజెండా గత దశాబ్ద కాలంగా బీసీలకు సంబంధించిన ప్రధాన అంశాల సాధన కోసం భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం కోసం ఈ బీసీ సింహ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రధానంగా బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంలో బీసీలకు భాగస్వామ్యంతో పాటు బీసీలకు అభివృద్ధి కోసం వెయ్యి ఎకరాల భూమిని కేటాయించాలని అనేక దశాబ్దల కాలం నుండి పెండింగ్లో ఉన్న విద్యా ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక సంస్థలలో ఎన్నికలలో బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కేటాయించాలని సమగ్ర కులగణన చేపట్టాలని అందులో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ కార్పొరేషన్లకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు దాటిన బీసీల బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే విధంగా ఉన్నాయని 2029 సార్వత్రిక ఎన్నికల్లో బీసీఈవై పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఆంధ్ర తెలంగాణలోని బీసీలందరూ ఐక్యంగా బీసీవై పార్టీకి అండగా నిలవాలని కోరారు ఈ బీసీ మహా సింహ గర్జన బీసీ స్వాతంత్ర ఉద్యమానికి నాంది పలుకుతుందని బీసీల ఆత్మగౌరవం కాపాడటమే ప్రధాన లక్ష్యంగా బీసీవై పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు బీసీలను రాజకీయ బానిసత్వం నుండి విముక్తులను చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ పై ఉందని గుర్తు చేశారు ఓసీల పార్టీలకు జెండాలు కట్టే స్థాయి నుండి ఓసీల చేత దండం పెట్టించుకునే స్థాయికి బీసీలు ఎదగాలని పేర్కొన్నారు కార్యక్రమానికి హాజరైన పలువురు బీసీ పెద్దలు బీసీల హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన ప్రణాళికలు వివరించారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

- న్యాయమూర్తి టి ప్రవళిక



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు ది. 14-3-2026 (రెండవ శనివారం) మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగు రాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కమ్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) టి ప్రవళిక నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ఫ్రీ లిటిగేషన్ కేసులు (ముందస్తు వాయిద్యములు) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చు అని తెలియజేశారు. తద్వారా కక్షిదారులకు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. ది 14-03-2026 (రెండవ శనివారం)న పిడుగురాళ్ల సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ జరుగును. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరు చుకోవలసిందిగా కోరడమైనదని తెలిపారు.



## అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఘనంగా ప్రధాని మోడీ మన్ కి బాత్ కార్యక్రమం

**గుంటూరు మేజర్ న్యూస్:** మనసులో మాట ప్రధాని మోడీ మన్ కి బాత్ 131 వ ఎపిసోడ్ ఆదివారం అడవితక్కెళ్ళపాడు లోని అంబేద్కర్ గురుకుల కళాశాలలో గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోడీ అవయవదానం, కేరళలోని త్రిశూర్ లో ఒకే చోట 500 రకాల వ్యవసాయ రకాలు పండించటం, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జీవిత జీవిత విశేషాలను పంచుకోవడం వంటి పలు రకాల అంశాలను ప్రస్తావించటం ద్వారా విద్యార్థులు పలు కొత్త విషయాలు తెలుసుకున్నారని గురుకుల కళాశాల ప్రిన్సిపల్ అన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు మన్ కీ బాత్ సర్టిఫికెట్లు ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేశారు. విజేతలైన విద్యార్థులు భారతదేశంలోని పలు ప్రతిష్టాత్మకమైన ప్రదేశాలు ఆయన బాబాసాహెబ్. అంబేద్కర్ దీక్ష భూమి, సంత రవిదాస్ దేవాలయం, పార్లమెంట్ భవనం, ఢిల్లీ ఎయిమ్స్ వంటి 9 ముఖ్య ప్రదేశాలను ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఉచితంగా తీసుకువెళ్తామని దారా అంబేద్కర్ తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు చుక్క నాగభూషణం, బిజెపి నాయకులు లక్ష్మణ్, ఏసుబాబు, అబ్రహం, పెరికల ఆనందరాజు, కర్లపూడి రవి పాల్గొన్నారు.

## లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయంలో బోనాల సమర్పణ

**గురజాల మేజర్ న్యూస్:** గురజాల పట్టణంలో పల్లెగుంత రోడ్డులో కొలువై ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయము నందు ఆదివారం సందర్భంగ భక్తులు మేళ తాళాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పించుకున్నారు, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు, ఈ సందర్భంగా ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే అమ్మవారిని ప్రతి శుక్రవారం, ఆదివారము, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాములను భక్తులు అధిక సంఖ్యలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కటికల నాగేశ్వరరావు , నారదాసు సతీష, ఇమ్మిడి చెట్టి సాయి , వెళ్ళగా లక్ష్మయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**పెదకాకాని మేజర్ న్యూస్:** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉండాలని దేవుని పైన అచంచలమైన విశ్వాసంతో భక్తి భావాలు కలిగి ఉంటే అంతా మంచే జరుగుతుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు ఆదివారం పెదకాకాని మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగాణమ్మ తల్లి దేవస్థానం 10 వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి పూజలు నిర్వహించి అమ్మ వారి పూజా సామాగ్రి గదిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు క్రోసూరి పూర్ణచంద్రరావు తో పాటు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ ఆలయ నిర్వాహకులు తక్కలపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబును ఘన స్వాగతం పలికిన గుంటూరు మేయర్ నాని



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరులోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సొసైటీ, బొమ్మిడాల నగర్ లో జరిగిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడుకి హెలిప్యాడ్ వద్ద గుంటూరు నగరమేయర్ కోవెలమూడి రవీంద్ర నాని ఘన స్వాగతం పలికారు.



## సాయి ఆదిత్య స్కూల్లో 33వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు మేజర్ న్యూస్ :** స్థానిక రింగ్రోడ్డులోని "సాయి ఆదిత్య స్కూల్"నందు 33వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, డాక్టర్ అలా అనురాధా, ఎ.పి. రేరా మెంబరు డి.ఎస్.ఆర్, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జాని. వారాహి ఇన్ఫ్రా చైర్మన్ కొండవీటి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ముఖ్య అథితి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులకు సెల్ ఫోన్, టి.వి. లకు దూరంగా ఉంచాలని, పిల్లలందరు ఏదో ఒక జీవితాశయం కలిగి ముందుకు నడవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ మోదెపల్లి రవీంద్రబాబు, సూరె రామ్మోహన్రావు ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, ఇన్చార్జ్ కృష్ణారావు, కోటీనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## ఇంటర్ పరీక్షలకు సిద్ధమైన వివేకానంద విద్యానికేతన్





**పెదకూరపాడు మేజర్ న్యూస్:** ఇంటర్ పరీక్షలు నిర్వహించేందుకు ఈ వివేకానంద విద్యానికేతన్ అన్ని ఏర్పాట్లు చేసామని ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. సోమవారం ఫస్ట్ ఇయర్ పరీక్షకు 543 మంది విద్యార్థులు హాజరుకానున్నారని వారన్నారు. మంగళవారం సెకండ్ ఇయర్ 453 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు అని అన్నారు. పరీక్ష తరగతి గదులను సిఎస్ రమేష్ బాబు డివో వీరయ్య పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగు శిక్షణ అందించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా చూడాలని కోరారు.

## దాతల ఔదార్యంతోనే నిత్యం నిత్య అన్నదాన పథకం



**పెదకాకాని మేజర్ న్యూస్:** శ్రీ మల్లేశ్వర స్వామి పై అచంచలమైన భక్తి భావంతో ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి భక్తులు ఎంతో ఔదార్యంతో సమర్పిస్తున్న విరాళాలు నిత్యం నిత్య అన్నదాన పథకం నిర్వహించడానికి ఉపయోగపడుతున్నాయని ఆలయ పాలకమండలి చైర్మన్ క్రోసూరు పూర్ణచంద్రరావు పేర్కొన్నారు పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు విజయవాడ మధురానగర్ వాస్తవ్యులు బలగా భాస్కరరావు ఆదివారం రూ. 50,000/- లు విరాళం ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్, పాలక మండలి చైర్మన్ కోసూరి పూర్ణచందర్రావు ద్వారా అందించారు ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా చైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్ భక్తులకు విజ్ఞప్తి చేశారు దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.

## ప్రజలతో మమేకమై జనసేన సభ్యత్వ నమోదును



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ జనసేన పార్టీ సభత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో వినుకొండ నియోజకవర్గం పరిధిలో ఉన్న మండల కమిటి సభ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు అందరూ కూడా వారి పరిధిలో ఉన్న కార్యకర్తలతో మాట్లాడి సభ్యత్వ నమోదు చేయటానికి ఆశక్తి ఉన్న వాలంటీర్ల యొక్క పేర్లను 22వ తారీకు ఉదయం 10 లోపు హనుమాన్ నగర్ 12 లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం కి పంపించవలసిందిగా వినుకొండ మరియు మిగిలిన మండలాల జనసేన నేతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారేళ్ళ అభిమన్యు మరియు వినుకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండికోట మణికంఠ, శావల్యాపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అడపాల అనిల్ కుమార్, బొల్లాపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు హనుమాన్ నాయక్, నూజెండ్ల మండలం జనసేన పార్టీ ఉప అధ్యక్షులు పసుపులేటి రాజ బాబు దేవనబోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు





**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు స్వగ్రామం తుళ్ళూరు మండలం పెదపరిమి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవం ద్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంత కుమారి కుటుంబ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద దాడులు ప్రజాస్వామ్యానికే ముప్పు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** బిజెపి ఏవి బి పి ముసుగులో దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలపై చేస్తున్న దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పని కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జై వెంకట్ రెడ్డి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పేర్కొన్నారు ఆదివారం పెద్దకాకానిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆఫీసులో ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల పై ఏ వి బి పి ముసుకులో బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయా లపై నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడులను ఖండిస్తూ సమావేశం తీర్మానం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జె వెంకటరెడ్డి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ లు మాట్లాడుతూ శనివారం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు నిర్వహించడంతో పాటు నాయకులను కార్యకర్తలను బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు టార్గెట్ చేయడం అత్యంత అమానుషం అన్నారు ఇప్పటికే హిందూ మతాన్ని ప్రేరేపించి అమాయక మైనార్టీలు ఎస్టీ ఎస్సీ వర్గాలపై దేశవ్యాప్తంగా దాడులు జరుగుతున్నాయన్నారు వామపక్ష పార్టీలు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ పథకానికి జాతిపిత మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంగా నామకరణం చేసి వ్యవసాయ కార్మికులకు పనులు లేని సమయంలో ఉపాధి కల్పించుటకు కేంద్ర ప్రభుత్వం 90% రాష్ట్ర ప్రభుత్వాలు 10% చెల్లించే విధంగా ప్రవేశపెడితే ఆ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా జి రాంజీ గా పేరు మార్చి కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్రాలు 40% భరించే విధంగా చట్టం చేయటం వలన పేద రాష్ట్రాలకు 40% భరించే శక్తి లేక ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడతాయన్నారు ఇప్పటికీ సంవత్సరానికి 52 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారని కానీ ఇప్పటి కేంద్ర ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తామని నమ్మ పలకటం వ్యవసాయ కార్మికులను మభ్య పెట్టడమే అన్నారు ఇప్పటికైనా ఉపాధి హామీ పథకానికి మహాత్ముని పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు అధికార మదంతో కాంగ్రెస్ కార్యాలయాలపై నాయకులు కార్యకర్తలపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి గ్రామ సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు రామిశెట్టి శ్రీనివాసరావు మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కిషోర్ గొడ్డంటి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో

### - శాసనసభ్యులు యరపతినేని

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ స్థిరత్వమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర " కార్యక్రమంలో భాగంగా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవాలయం, చెరువుకట్ట బజారు నందు శనివారం నాడు "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" (చెత్త రహిత పరిపాలన) కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చెరువుకట్ట బజారు నందు పరిసరాలను మునిసిపల్ కార్మికులతో కలిసి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మన పరిసరాలను పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి మన వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉందామన్నారు. ఈరోజు పరిశుభ్రత గురించి మనం వేసిన ఈ ముందడుగు ఆంధ్ర రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచుటలో సహాయం చేస్తుందని నమ్ముతూ ఈరోజు నుండి నాతోటి వారికి కూడా "స్వచ్ఛత" కల్పించే దిశగా ప్రయత్నిస్తానని, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించడానికి, నాతో మొదలైన ఈ నిర్ణయం ద్వారా నానియోజకవర్గాన్ని " స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" గా తీర్చిదిద్దే విధంగా చెట్లు నాటే కార్యక్రమం నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేశారు. ఆనంతరం ప్రతీ ఒక్కరు తాము నివాసం వుండే పరిసరాలను పరిశుభ్రం చేయటం కోసం నెలలో ఒకరోజు కేటాయించి పరిసరాలను శుభ్రం పరుచుకుని అనారోగ్య సమస్యల బారిన పడకుండా చూసుకోవాలని శాసనసభ్యులు యరపతినేని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర " ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్రను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, వచ్చని రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో సీఎం నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. దీనిలో భాగంగా శనివారం వినుకొండ పట్టణంలోని చీరాా మైదానంలో చేపట్టిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర, ప్రజా వేదిక కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా ఆధ్వర్యంలో సమర్థవంతంగా చేపట్టిన జిల్లా అధికార యంత్రాంగానికి, విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు ధన్యవాదాలు.

## వైసీపీ హయాంలో పరిపాలన పూర్తిగా నిర్వీర్యం అయ్యింది

**– మండల కన్వీనర్, డీసీ చైర్మెన్ గండికోట వెంకటేశ్వర్లు**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం లో ని, చిన అగ్రహారం గ్రామంలో ఈరోజు ఎన్టీఆర్ జలసిరి వాటర్ ప్లాంట్, గ్రావెల్ రోడ్, వాల్మీకి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల మండల కన్వీనర్, డీసీ 05 చైర్మెన్ గండికోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్, డీసీ 05 చైర్మన్ గండికోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతులకు తక్కువ ఖర్చుతో వ్యవసాయ పంపించట్లు అందుబాటులోకి తీసుకువచ్చిశీది తెలుగుదేశం ప్రభుత్వం, రైతులకు తక్కువ ఖర్చుతో వ్యవసాయం పంపించినట్లు అందుబాటులోకి తేనుంది. పొలంలో నీరు ఉంటే రైతులు చిరులు పండించవచ్చని అన్నారు. మెట్ట ప్రాంతంలో ఎక్కువ బోర్లే సాగునీటికి ఆధారం. కానీ బోర్లు వేయాలంటే రైతుకు తలకు మించిన భారం. అందుకే ఎక్కువ మంది రైతులు ప్రభుత్వ రాయితీ కోసం ఎదురు చూస్తుంటారు. టీడీపీ ప్రభుత్వం రైతులకు యంత్ర పరికరాలను అందిస్తూ వచ్చింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది వార్షిక బడ్జెట్లో ఎన్టీఆర్ జలసిరికి భారీగా నిధులు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు మేకల సాంబశివరావు,జానపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాల సాంబశివరావు ,యడ్లపల్లి శివన్నారాయణ ,జనసేన నాయకులు పసుపులేటి నరసింహులు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, చిన అగ్రహారం సీనియర్ నాయకులు మేకల రాంబాబు ,ఆవుల ఆంజనేయులు,పిన్నె మూర్తి ఆంజనేయులు ,మేకల మరియ బాబు ,జక్కుల సాంబశివరావు, కామినేటి రామయ్య , గన్నబోయిన సాంబశివరావు, మండల నాగేంద్ర, తమ్మిశెట్టి చిన్న రాజు పాల్గొనడం జరిగింది.

# అబుల్ కలాం ఆజాద్ 69వ వర్ధంతి వేడుకలు

**– విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 69వ వర్ధంతి వేడుకలు నరసరావుపేట పట్టణంలోని చిత్రాలయ సెంటర్ వద్ద అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుమాట్లాడుతూ ఆజాద్ జననం మరియు ఆయన సాధించిన అద్భుత విజయాలను వివరిస్తూ 1888లో మక్కాలో జన్మించిన ఆజాద్ చిన్నతనం నుంచే అనేక భాషలపై పట్టు సాధించి అసాధారణ మేధావిగా ఎదిగారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ విముక్తి కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక స్వతంత్ర భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆజాద్ దేశ భవిష్యత్తును మార్చే విద్యా సంస్థలకు పునాదులు వేశారని వివరించారు. దేశంలో లలిత కళా అకాడమీ, సంగీత నాటక అకాడమీ వంటి సంస్థలను స్థాపించి, భారతీయ కళలు మరియు సంస్కృతిని కాపాడటంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే వివరించారు. కులమతాలకు అతీతంగా అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఆయన పనిచేశారని, ప్రతి పౌరుడు ఆజాద్ ఆశయాలను స్మరిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆయన అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆజాద్ కి అంజలి ఘటించారు.

# ఆదర్శ మహిళామూర్తి కస్తూరిభా గాంధీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆదర్శ మహిళా శిరోమణి కస్తూర్బా గాంధీ 82 వ ఆరాధన మహోత్సవం స్థానిక మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర సమరయోధురాలుగా మహాత్మా గాంధీ సత్యా అహింసలను ఆచరణలో పెట్టిన దీశాలి కస్తూరిభా అని ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి పేర్కొన్నారు. ప్రతి భారతీయ మహిళా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆమె సేవలను కొనియాడారు. తొలుత జాతిపిత గాంధీజీ దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## బాధ్యత కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కున అందించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో బొల్లాపల్లి మండలం, రేమడిచర్ల గ్రామానికి చెందిన భూక్య తాసిల్ నాయక్ ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై దురదృష్టవశాత్తు మరణించిన సంగతి తెలిసిందే.కేవలం 100 రూపాయలకే టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. ఆ సభ్యత్వం ద్వారా లభించే ప్రమాద బీమా సౌకర్యం ఇప్పుడు ఆయన కుటుంబానికి కొండంత అండగా నిలిచింది.రూ. 5,00,000 (అక్షరాలా ఐదు లక్షల రూపాయలు).మృతుని భార్య మంగా భాయ్. కి అందజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వారు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలకు, సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆపద కాలంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేవలం వంద రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల బీమా అందడం అనేది పార్టీకి కార్యకర్తలపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## వరాల జల్లు కురిపించిన సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర–స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వినుకొండకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వినుకొండకు వరాలు కురిపించారు. వినుకొండను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతానని, వెటర్నరీ, అగ్రికల్చర్ కాలేజీలు, ఎన్ఎస్పి స్థలం అభివృద్ధికి నిధులు, ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి,100 పడకల ఆసుపత్రి, ట్రామా కేర్ సెంటర్ ఇస్తానని హామీ ఇస్తూ ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక ధన్యవాదాలు.

## ఎస్ ఆర్ కే మెడికల్ షాప్ ను ప్రారంభించిన – ఎమ్మెల్యే ధూళిపాళ్ల



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణం ఇటుకం పాడు రోడ్డు నూర్ మస్జిద్ వద్ద షేక్. ఖాజా సోహెల్ నూతన ఎస్ ఆర్ కే మెడికల్ షాపును పొన్నూరు శాసన సభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే ను దుశ్యాలువా తో సత్కరించి పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షులు మక్బుల్ బేగ్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు జాగర్లమూడి. సుధీర్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాలేహాబేగ్ జానీ, మాజీ కౌన్సిలర్ సిలార్ భాష, అమీనుల్ హక్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఫైరోజ్ ఖాన్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## వినుకొండ సబ్ జైలు ఆకస్మిక తనిఖీ






**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ సబ్ జైలును జూనియర్ సివిల్ జడ్జి ఆర్. ఆశీర్వాదం పాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీల సమస్యలు, ఆరోగ్య పరిస్థితులు, భోజన సదుపాయాలపై వివరాలు సేకరించారు. అవసరమైన వారికి లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి సూచనలు జారీ చేశారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ

### – ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిలా భావించి ఆదుకుంటామని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. రొంపిచర్ల మండలం, మాచవరం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త పొడిచెర్ల (వడిచెర్ల) రామాంజనేయ రెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా మంజూరై న రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయల) ప్రమాద బీమా చెక్కును రామాంజనేయ రెడ్డి భార్య సుమలతకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక. ఆపదలో ఉన్న కార్యకర్త కుటుం బాన్ని ఆదుకోవడంలో టీడీపీ ఎప్పుడూ ముందుం టుందన్నారు. నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తుందన్నారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎపి జెఎసి పల్నాడు జిల్లా సెక్రటరీ మోహన్ రావు కు అభినందనలు



మద్దుకూరి మోహన్ రావు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎపీ జెఎసి) పల్నాడు జిల్లా సెక్రటరీ జనరల్ గా ఎన్నికైన యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దుకూరి మోహన్ రావు కు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు, దాచేపల్లి మండల శాఖ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.ఆదివారం పల్నాడు జిల్లా కేంద్రం నర్సారావుపేట లో జరిగిన ఎపి జెఎసి సమావేశంలో మోహన్ రావు పల్నాడు జిల్లా సెక్రటరీ జనరల్ గా ఎన్నికావడం పట్ల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.కష్టించే మనస్తత్వం కలిగిన మోహన్ రావు పల్నాడు లో ఎపీ జెఎసి ని బలోపేతం చేస్తారని ఆకాంక్షించారు.ఉద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న మోహన్ రావు సమస్యలపై ఎపీ జెఎసి తరపున బలంగా పోరాడాలన్నారు.ఇంకా మోహన్ రావు కు అభినందనలు తెలిపిన వారిలో దాచేపల్లి యూటీఎఫ్ మండల శాఖ కార్యదర్శి తగరం ఆనంద్, అధ్యక్షులు పప్పుల రాజారావు, గౌరవ అధ్యక్షులు నాగెండ్ల యేషయ్య, సీనియర్ సభ్యులు మోజేస్ తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి ని కలిసి ప్రజా సమస్యల వినతి పత్రాలను అందించిన సిపిఐ సిపిఎం ఎమ్మెల్ నాయకులు





**వినుకొండ మేజర్ న్యూస్:** నారా చంద్రబాబు నాయుడు వినుకొండ పర్యటన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మరియు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు రైతు నాయకులు ఉలవలపూడి రాము లు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ద్వారా గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో హెలిపాడు వద్ద ప్రజా సమస్యలపై వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.ముఖ్యంగా 1996లో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన వరిక పుడిసెల ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని తద్వారా వెల్దుర్తి, దుర్గి, కారంపూడి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు వెంటనే అందించాలని ఇప్పటికే అచటి ప్రజలు లక్షలాది ఎకరాల భూములు బీడు భూములుగా వెయ్యి అడుగులు బోరు బావులు వేసినప్పటికీని నీరు పడక ఆయా ప్రాంతాలలోని మండలాలలో ప్రజలకు పశువులకు గొర్రెలకు మేకలకు త్రాగునీరు లేక ఎండల కాలం వలసలు వెళ్లిపోతున్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని వెంటనే వరికపూడిశల ప్రాజెక్టు పూర్తిచేయడం ద్వారా 1,25,000 ఎకరాల భూమి సాగుకు సుమారు 100 గ్రాముల ప్రజలకు త్రాగునీరు ఆ ప్రాంతాల పశువులకు బీడు భూములకు పశుగ్రాసము త్రాగునీరు చెరువులు నింపుకొనుటకు మంచి అవకాశాలు ఉన్నాయని మండలాల ప్రజలు సుఖంగా జీవించుటకు అవకాశాలు ఉన్నాయని వారు ఈ సందర్భంగా పత్రికలకు తెలిపారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి కూడా వినుకొండ నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చి కరెంటు సమస్యలను మున్సిపాలిటీ నిధుల సమస్యలను వివరించి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ముఖ్యమంత్రి కి అందించిన వినతి పత్రాలలో అంగన్వాడి సమస్యలపై ఏఐటీయూసీ నాయకురాలు మాచర్ల శారమ్మ అందించిన వినతి పత్రంలో అంగన్వాడి ల ప్రధాన డిమాండ్లైన వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయుట ప్రభుత్వ ఉద్యోగులుగా వారిని గుర్తించుట పెన్షన్ సౌకర్యాలను కల్పించుట పని భారాన్ని తగ్గించుట టీచర్లకు ఆయాలకు సరియైన ఉపకారణాలు అందించుట చేయాలని కోరారు. స్థానికంగా వినుకొండ పట్టణంలోని అజాద్ నగర్ కాలనీలో 20 సంవత్సరాలుగా నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల పట్టాలు లేక కరెంటు సరిగా లేక విద్యుత్ వైర్లు ట్రాన్స్ఫార్మర్లు బిగించక ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ ద్వారా ప్రతిరోజు టాంకర్ల ద్వారా మంచినీరు అందించాలని రోడ్లు సైడు కాలంలో నిర్మించి మంచినీటి శాశ్వత పరిష్కారాన్ని వారికి చూపాలని కోరారు. వక్కు బోర్డు వారితో ప్రభుత్వమే మాట్లాడి ఆ భూమికి తగిన పరిహారము పెద్ద జామియా మసీదు వారికి చెల్లించి అచ్చట నివసించు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయవలసిందిగా కోరడం జరిగింది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడంలేదని వరి పండించిన రైతుకు గిట్టుబాటు ధర రాక బీడు భూములుగా మిగిలిపోతున్నాయని హార్టికల్చర్ ద్వారా రైతులు పంటలు పండించుటకు 95% సబ్సిడీతో రైతులకు మేలు చేయాలని, వినుకొండ పట్టణానికి శాశ్వతంగా కరెంట్ కట్ చేయకుండా విద్యుత్తు సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లు మెరుగైన విద్యుత్తు లైన్లు వేయుట ద్వారా ఈ ఎండాకాలం వినుకొండ పట్టణ ప్రజలను రూరల్ ప్రాంత ప్రజలకు కరెంట్ కనెక్టివిటీని మెరుగుపరచాలని వారు కోరారు. అలాగే మంచినీటి సౌకర్యాన్ని ఈనాడు మున్సిపాలిటీ వారు పైపులలో పంపిణీ చేస్తున్న మంచినీరు త్రాగుటకు పనికి రావడం లేదని మెరుగైన ఫిల్టర్ బెడ్స్ వేయుట ద్వారా మున్సిపాలిటీ ద్వారా పంపిణీ చేయుచున్న త్రాగునీటి కి పరిశుభ్రమైన త్రాగునీరు పంపిణీ చేయు విధంగా శాశ్వత మంచినీటి పథకానికి 240 కోట్ల రూపాయలను వెంటనే మున్సిపాలిటీకి కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి పట్టణాన్ని సుందరీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు రైతు నాయకులు ఉలవలపూడి రాము రాయబారం వందనం, మాచర్ల శారమ్మ కొప్పరపు మల్లికార్జునరావు షేక్ మస్తాన్ మస్తాన్వలి షేక్ సుభాని కిషోర్ సాంబయ్య రమణమ్మ కాశమ్మ గోవిందమ్మ సైదాబీ మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి దర్శనం చేసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం బొగ్గరం గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాల వైభవంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం,శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయనమ్మకు అంత్య క్రియలు నిర్వహించిన మనుమరాలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** చిన్నతనం నుంచి కన్నతల్లి దూరమైనా అన్ని తానై ఆ మనుమరాలిని కన్న కూతురుకంటే మిన్నగా చూసుకున్న నాయనమ్మ మృతి చెందడంతో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించి రుణాన్ని తీర్చుకుంది ఓ మనమరాలు. వివరాలలోకి వెళితే... గుంటూరు నగరంలోని గుజ్జన గుండ్ల కు చెందిన వృద్ధురాలు పాశం లక్ష్మమ్మకు ఒక కుమారుడు, కుమార్తె కలరు. వృద్ధురాలి కొడుకు శ్రీనివాసరావు, కోడలు సుశీల కుటుంబ కలహాల నేపథ్యంలో గత మూడు దశాబ్దల క్రితం విడిపోయి వేరువేరుగా జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె కాగా కుమారుడిని తల్లి సుశీల తన వెంట తీసుకుని వెళ్ళిపోగా ఏడాది వయసు కలిగిన చిన్నారి పాపను భర్త వద్దనే వదిలి పెట్టింది. దీంతో నాయనమ్మ లక్ష్మమ్మ ఆ చిన్నారి పాపను పెంచి పెద్ద చేసి మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన నాగరాజు తో వివాహం జరిపించారు. గత ఏడేళ్ల క్రితం కుమారుడు మృతి చెందడంతో వృద్ధురాలు లక్ష్మమ్మ యర్రబాలెంలోని తన మనుమరాలి వద్దనే తలదాచుకుంటుంది. ఈ క్రమంలో వృద్ధాప్యంతో బాధపడుతున్న లక్ష్మమ్మ శనివారం రాత్రి తన మనుమరాలి నివాసంలోనే తుది శ్వాస విడిచింది. తనను చిన్నతనం నుంచి కన్న తల్లి కంటే మిన్నగా సాకిన నాయనమ్మ లక్ష్మమ్మ కు అంత్యక్రియలు నిర్వహించి తన రుణాన్ని తీర్చుకుంది.



# ఎలక్ట్రిక్ సైకిళ్లు ఇచ్చి వారికి మరింత సదుపాయం

- డబుల్ ఇంజన్ సర్కార్ తోనే దేశంలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి
- గుంటూరులో గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి చంద్రబాబు






**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** డాక్ సేవకుల గౌరవం పెంచేలా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పనిచేస్తున్నారు. జ్యోతిరాదిత్య తండ్రి మాధవరావ్ సింధియాతో నేను కలిసి పని చేశాను. విశాఖలోని గాజువాకలో ఒక ప్రాంతానికి సింధియా పేరుంది. త్వరలోనే ఆ ప్రాంతాన్ని జ్యోతిరాదిత్య సందర్శించాలని కోరుతున్నాను. టెక్నాలజీ ఎంత పెరిగినా మానవత్వంతో పని చేసిది డాక్ సేవకులే. వారి కోసం కేంద్ర మంత్రి డ్రెస్ కోడ్ ను డిజైన్ చేశారు. డాక్ సేవకులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరుతున్నాను. దీనివల్ల పొల్యూషన్ బెడద ఉండదు. డాక్ సేవక్ లు విధులు నిర్వహించటంలోనూ చక్కగా ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### డబుల్ ఇంజన్ సర్కార్ తో డబుల్ స్పీడ్ లో అభివృద్ధి

నేను ఆనాడు టెక్నాలజీని ప్రమోట్ చేశాను. నేను రూపొందించిన విజన్ కారణంగా దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. 2047 నాటికి మన దేశం నెంబర్ వన్ గా ఉండాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ స్పీడ్ లో అభివృద్ధి జరుగుతోంది. 20 నెలల్లో సంక్షేమం అందించాం. అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నాం. సుపరిపాలనకు నాంది పలికాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను పౌరుల ఇంటి వద్దకే అందిస్తున్నాం. గత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారి అన్నారు. దేవతల రాజధాని అమరావతి. ప్రపంచం మెచ్చేలా రాజధానిని నిర్మిస్తాం. గడిచిన ఐదేళ్లలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందే గోదావరిని పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాకుండా లాభాలబాట పట్టించాం. జనవరిలో రూ. 54 కోట్ల లాభాలు ఆర్జించేందుకు ఎన్డీఏ పాలన సామర్థ్యమే కారణం. ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సుకు 80 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో మన దేశ నూతన ఆవిష్కరణలు చూసి వారంతా ఆశ్చర్యపోయారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహిస్తే దేశ పరువు తీసే విధంగా కాంగ్రెస్ అర్ధనగ్న ప్రదర్శనలు చేసింది. వారికి ఏఐ తెలీదు. టెక్నాలజీపై అవగాహన లేదు. బ్రాండ్ దెబ్బతీసేలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు.

## సీఎంకు గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ కుర్ర అప్పారావు ఘన స్వాగతం



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారులోని శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ లో గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కమ్యూనికేషన్స్ కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య సింధియాకు గుంటూరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్ర అప్పారావు ఘన స్వాగతం పలికారు. గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారిగా ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం చైర్మన్ కుర్ర అప్పారావు మాట్లాడుతూ భారతదేశంలో డాక్ సేవలు అత్యంత విలువైనవని చెప్పారు. ప్రతి గ్రామాన్ని అనుసంధానిస్తూ ప్రజల వద్దకు పోస్టల్ సేవలను తీసుకెళుతున్న జీడిఎస్ లకు ధన్యవాదాలు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పోస్టల్ శాఖలో టెక్నాలజీని తీసుకొచ్చిందని అన్నారు. దీని ద్వారా ప్రతి వ్యక్తికీ పోస్టల్ తో అనుసంధానం కలిగి ఉంటుందని తెలిపారు. ఇది ఇలా ఉండగా అందరి వలె పెద్దపెద్ద బొక్కేలు శాలువాలతో హడావుడి చేయకుండా ఒక సామాన్య కార్యకర్త వలె అతి చిన్న పుష్పగుచ్ఛంతో సింపుల్ గా సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి అందరిలో మిర్చి యార్డ్ చైర్మన్ కుర్ర అప్పారావు ప్రత్యేకతను చాటుకున్నారని అందరూ చెప్పుకొచ్చారు.

# చదువులమ్మ చెట్టు నీడలో జ్ఞాపకాల ఒడిలో

- నాటి గురువులతో మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాల 1991-92 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు.
- 34 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు
- మాచవరం జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**మాచవరం, మేజర్ న్యూస్ :** చిన్ననాటి స్నేహితులు ,చిలిపి జ్ఞాపకాల మధురాతి మధురం, ఆ మధురాని బూతులను మళ్లీ పొందాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్నేహితులందరూ ఆత్మీయ సమయస్మయ్యారు. వివరాల్లోకి వెళితే మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిని విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సమావేశమయ్యారు. చిన్న చిన్న జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ... ఆటలు పాటలతో సందడిగా జరిగింది. పాఠశాల ప్రాంగణం అంతా కలియ తిరి గారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను పిలిపించి, ఘనంగా సన్మానించారు.

**ఒకరోజు విద్యార్థిగా మారిపోయాను...**

నేను ఒక పాఠశాల ఉపాధ్యాయుడిని అనే విషయం ఈ రోజు మరిచి పోయాను. పిల్లలు అల్లరి చేస్తే మందులించే నేను రోజంతా విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా గడిపాను.


బి. వెంకటరెడ్డి సైన్స్ ఉపాధ్యాయుడు

**బాల స్నేహితులతో 34ఏళ్ల తర్వాత స్నేహితులను కలవడం చాలా ఆనందంగా ఉంది......**

మాచవరం జడ్పీ హైస్కూల్లో చదివి 34 ఏళ్ల తర్వాత స్నేహితులను కలవడం చాలా ఆనందంగా ఉంది. నా జీవితంలో ఇటువంటి రోజు వస్తుందని అనుకోలేదు. ఈరోజు గడిపిన మధుర జ్ఞాపకాలు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. వెలిశాల శ్రీనివాసరావు. అసిస్టెంట్ గ్యారిసన్ ఇంజనీర్ (ఎ. జీ .ఈ.), మిలటరీ ఇంజనీర్ సర్వీస్ - ఇండియన్ నేవీ, ముంబై.



## అంకమ్మతల్లిని దర్శించుకున్న గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి



**రాజుపాలెం మేజర్ న్యూస్:** రాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మతల్లి తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు స్వీకరించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, బాసు లింగారెడ్డి, పొత్తూరి రామకృష్ణ, ప్రత్తిపాటి కోటేశ్వరరావు, జంగం నరసింహారావు, పాలవాయి ఆదినారాయణ,మర్రిబోయిన వెంకటప్పయ్య, నామాల కోటి వెంకటేశ్వర్లు,పొత్తూరి నరసింహారావు,చెవుల స్వామి, వేల్పుల వెంకటేశ్వర్లు, బత్తుల శివయ్య, బిట్ర రాజశేఖర్, భాష తదితరులు పాల్గొన్నారు.

## 25న మూడు చక్రముల స్కూటర్లు మంజూరుకు ఇంటర్వ్యూలు

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మూడు చక్రముల స్కూటర్లు మంజూరుకు ఈ నెల 25న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎన్.వెంకటరవణప్ప తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు, గుంటూరు జిల్లా శారీరక విభిన్న ప్రతిభావంతులు (ఓహెచ్ ) మూడు చక్రముల స్కూటర్లు మంజూరుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని, వారు మాత్రమే ఇంటర్వ్యూలకు అర్హులని తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు పట్టణం బృందావన్ గార్డెన్స్ ఒకటవ లైన్ లో ఉన్న ఎన్.టి.ఆర్ స్టేడియం జిల్లా ఎంపిక కమిటి నిర్వహించే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని కోరారు.


## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి సోమవారం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**గుంటూరు మేజర్ న్యూస్ :** కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎం. సింధియా,కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లకు ఘన స్వాగతం పలికేందుకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం గుంటూరు నుంచి కాజా టోల్ ప్లాజా వరకు సుమారు 70 కార్ల తో భారీ వాహన ర్యాలీ నిర్వహించారు.కాజా టోల్ ప్లాజా వద్ద కేంద్ర మంత్రిని పూలమాలలు, శాలువాలతో ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం అక్కడి నుంచి సభ స్థలం వరకు భారీ ర్యాలీ నిర్వహించి,ఘన స్వాగతం పలికారు.ర్యాలీలో కూటమి నాయకులూ, కార్యకర్తలు, అభిమానులు,టీం డేగల అభిమానులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సభ స్థలం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది.

# పార్టీ కార్యకర్తను పరామర్శించిన అంబటి మురళి

**- కార్యకర్తలకు వైయస్సార్సీపి**

**- పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అంబటి**



**పొన్నూరు, మేజర్ న్యూస్:** పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన సోషల్ మీడియా విభాగానికి సంబంధించిన గోనేపల్లి.వెంకటేష్, మిర్యాల జితేంద్ర కుమార్ ను అనారోగ్య కారణం వలన హాస్పటల్లో ఉన్న విషయం తెలుసుకొని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ పరామర్శించారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ మైనార్టీ నాయకులు షేక్ నాజర్ , పొన్నూరు మండల అధ్యక్షులు చింతలపూడి మురళీకృష్ణ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరావు , జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు లంకపోతు పిచ్చి రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వెంకట సుబ్బయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ వాణిజ్య విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర్లు మూర్తి రాజు వివిధ విభాగాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచవరం కంటి వైద్య శిబిరం



**మాచవరం, మేజర్ న్యూస్ :** డాక్టర్ యం వి రెడ్డి కంటి వైద్యశాల వారు మాచవరం గ్రామపంచాయతీ ప్రస్తుత సచివాలయం నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది .116 మంది ఓపి రాగా వారిలో శుక్లాములు పొరలు 44 మందికి ఉన్నట్లు గుర్తించడం జరిగింది మిగతా వాళ్ళకి స్పెడ్స్ మీద 30% రాయితీ ఇవ్వనున్నారు. హాస్పిటల్ కి వచ్చిన వారికి డాక్టర్ ఎంవీ రెడ్డి కంటి వైద్యశాల సత్తెనపల్లి రోడ్డు నరసరావుపేట అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాగిడి నరేష్, కంటి వైద్య శిబిరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.